
# తపస్వి - క్రీడా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

2026 JUNE 22


## అంతర్జాతీయ టీ20ల్లో అరుదైన ఫీట్.. స్పెషల్ జెర్సీతో హర్మన్‌ప్రీత్..!




భారత్ మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మరో ఘనత సొంతం చేసుకోనుంది. టీమిండియాను వన్డే ప్రపంచప్ ఛాంపియన్‌గా నిలిపిన హర్మన్‌ప్రీత్.. పొట్టి వరల్డ్‌కప్‌లో వ్యక్తిగత మైలురాయిని అందుకోనుంది. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచకప్‌లో ఆమె రెండొందల మ్యాచ్ ఆడనుంది.

2009లో పొట్టి ఫార్మాట్‌లో అరంగేట్రం చేసిన తాను.. ఇంటర్నేషనల్ టీ20ల్లో రెండొందల మ్యాచ్ ఆడనుంది. ఆదివారం జూన్ 21 దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌తో ఆమె ఈ ఫీట్ సాధించనుంది.

## వైభవ్ విధ్వంసానికి కుదేలైన శ్రీలంక.. ముక్కోణపు వన్డే సిరీస్ టీమిండియాదే..!




ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్ ఏ జట్టు జయభేరీ మోగించింది. దంబుల్లా వేదికగా జరిగిన ఫైనల్లో శ్రీలంక ఏ జట్టును టీమిండియా చిత్తు చేసింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(94) తుఫాన్ ఇన్నింగ్స్‌తో కుదేలైన లంక.. గట్టిగానే పోరాడింది. వనుజ సహన్(62), సమరవక్రవ(52)లు అర్ధ శతకాలతో రాణించినా సరిపోలేదు. యశ్ ఠాకూర్(3-45), అనుకుల్ రాయ్(39, 2-42) ఆల్ రౌండ్ షో తోడవగా 66 పరుగుల తేడాతో టీమిండియా విజేతగా నిలిచింది.

- మూడు దేశాల వన్డే సిరీస్ ఫైనల్లో టీమిండియా ఏ ధాటికి శ్రీలంక ఏ జట్టు చేతులెత్తేసింది. 378 పరుగుల ఛేధనను ధాటిగా ఆరంభించాలిల లంకను యశ్ ఠాకూర్(3-45) ఆదిలోనే దెబ్బకొట్టాడు. ఠాకూర్ విజృంభణతో 75కు మూడు వికెట్లు కోల్పోయిన లంకను సమరవరక్రవ(52), రవిందు ఫర్నాందో(19) ఆదుకున్నారు.

## న్యూజిలాండ్‌కు షాక్.. ఎఫఐహెచ్ నేషన్స్ కప్ విజేతగా టీమిండియా.



ఆసియా క్రీడలకు ముందు భారత మహిళల హాకీ జట్టు అదరగొట్టింది. ప్రతిష్ఠాత్మక ఎఫ్ఐహెచ్ నేషన్ కప్‌లో తమకు తిరుగులేదని చాటుతూ ట్రోఫీని కొల్లగొట్టింది. ఆదివారం జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన భారత్ రెండోసారి కప్‌ను ఒడిసిపట్టింది. టైటిల్ పోరులో నవనీత్ కౌర్, సునీల్టిటా టొప్పోలు చెరొక గోల్ కొట్టగా.. 2-0తో కవీస్ మట్టికరించారు.

- అక్లటింకేట్ వేదకగా జరిగిన ఎఫ్ఐహెచ్ నేషన్‌ర కప్‌లో భారత జట్టు టైటిల్ షట్టింది. ఏకఫక్షంగా సాగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను టీమిండియా 2-0తో ఓడించింది. ఆదివారం జరిగిన ఫైనల్లో నవనీత్ కౌర్ 4వ నిమిషంలోనే తొలి గోల్ కొట్టగా భారత 1-0తో అదిక్యంలోకి.ట దూసుకెళ్లింది.

## చంచల్‌గూడ జైలుకు ప్రభాస్.. 'స్పిరిట్' కీలక షెడ్యూల్ షురూ




రెబల్ స్టార్ ప్రభాస్, స్టార్ డైరక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరెకష్టుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'స్పిరిట్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే ఈ సినిమాకు సంబంధించిన కీలకమైన షెడ్యూల్ ఆదివారం నుంచి హైదరాబాదేలోని చంచల్‌గూడ జైలులో మొదలుకానుంది. ఈ షెడ్యూల్‌లో హీరో ప్రభాస్ స్వయంగా పాల్గొనబోతున్నట్లు సమాచారం.

- కథలో ఎంతో కీలకమైన సన్నివేశాలను ఈ జైలు లోకేషన్‌లో చిత్రీకరించేందుకు చిత్ర యూనిట్ ప్లాన్ చేసింది. హై వోల్టేజ్ డ్రామా, యాక్షన్ సీక్వెన్స్‌లగా సాగే ఈ సీన్స్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని ఇండస్ట్రీ టాక్.

## 'సింగ్ గీతం'కు ఫ్యామిలీ ఆఫర్.. తెలంగాణ మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధర తగ్గింపు




లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు 61వ చిత్రంగా తెరకెక్కిన 'సింగ్ గీతం' సినిమా విమర్శకులు, ప్రేక్షకుల నుంచి మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే. నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రంలో అయాన్, అహల్య ప్రధాన పాత్రల్లో నటించారు.

- అయితే సినిమాకు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ దృష్ట్యా మేకర్స్ తెలంగాణలోని మల్టీప్లెక్స్‌ల్లో టికెట్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు రూ.200గా ఉన్న టికెట్ ధరను రూ.175కు తగ్గించారు. ఫ్యామిలీ ఆడియన్స్‌కు సినిమా మరింత అందుబాటులో ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

---

★ ఈరోజు భారత్-దక్షిణాఫ్రికా మహిళల టీ20 మ్యాచ్ (ప్రపంచకప్)

★ విరాట్ కోహ్లీ త్వరలో టెస్టులకు రిటర్న్ అయ్యే అవకాశం

★ భారత జట్టు ఆసియా కప్ సన్నాహక శిబిరం ప్రారంభం

★ ఒలింపిక్స్ 2028 కోసం భారత్ అథ్లెట్ల ఎంపిక ప్రక్రియ మొదలు